పెద్ద 420 రాజగోపాల్‌రెడ్డే

కమ్యూనిస్టులను విమర్శించే అర్హత ఆయనకు లేదు

- పోరాటం చేయలేక అమ్ముడుపోయిన వ్యక్తి
- వ్యాపారం కోసం నీడనిచ్చిన కాంగ్రెస్‌ని ముంచిండు
- బీజేపీ అత్యంత ప్రమాదకర పార్టీ..అందుకే టీఆర్ఎస్‌కు మద్దతు
- మాబలంతో ఓడించలేం కాబట్టే పోటీచేయలేదు
- నవతెలంగాణతో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

ములాఖాత్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'రాజగోపాల్‌రెడ్డే పెద్ద 420. మూడేండ్ల నుంచి బీజేపీతో టచ్‌లో ఉన్నానని ఆయనే చెప్పిండు. రూ.18 వేల కోట్ల కాంట్రాక్టు ఓకే కావడంతోనే బీజేపీలో చేరాడు. ఉప ఎన్నిక తెచ్చాడు. నిజంగా ప్రజల కోసమే అయితే సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కి కొట్లాడేటోడు. మూడున్నరేండ్లలో ఏనాడూ ఆ పని చేయలేదు. అమ్ముడుపోయిండు. కమ్యూనిస్టులెప్పుడూ సిద్ధాంతపరంగానే ముందుకెళ్తారనే విషయాన్ని రాజగోపాల్‌రెడ్డి మరవొద్దు. మేం మొదటి నుంచీ బీజేపీ విధానాలపై పోరాడుతున్నాం. అమ్ముడుపోయే అలవాటు, ఓట్లను, ఎమ్మెల్యేలను కొనుక్కునే అలవాటు కమ్యూనిస్టులకు లేదు. వ్యాపారాల కోసం రాజకీయాలు చేసే అలవాటు కోమటిరెడ్డిదే. కమ్యూనిస్టులు సైద్ధాంతిక, రాజకీయ విలువల కోసం కట్టుబడి ఎన్నికల్లో పాల్గొనటం తప్ప ఇలా చేయరు. రాష్ట్ర, దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఎన్నికల్లో పోటీచేయడం, ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వడం జరుగుతున్నది. మునుగోడులో కమ్యూనిస్టుల ఓట్లు చీలకుండా ఉండాలనే బీజేపీపై కొట్లాడుతున్న టీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నాం. కలిసికట్టుగా ముందుకెళ్తున్నాం' అని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. 'టీఆర్ఎస్ అనురిస్తున్న విధానాలపైనా, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలనే డిమాండ్లపైనా కమ్యూనిస్టులుగా నిక్కచ్చిగా పోరాడుతాం. ఎన్నికలు వేరు. పోరాటాలు వేరు' అని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో ఆయన నవతెలంగాణ ప్రతినిధి అచ్చిన ప్రశాంత్‌కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న : అభివృద్ధి కోసమే ఉప ఎన్నిక అంటున్న రాజగోపాల్‌రెడ్డి మాటల్లో వాస్తవమెంత?

జవాబు : అభివృద్ధి కోసమనేది ఒట్టిమాటే. మన తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు చనిపోయిన సందర్భాల్లో కాకుండా విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు, తెలంగాణ ఉద్యమ సమయంలోనే ఉప ఎన్నికలొచ్చాయి. కానీ, ఇప్పుడు వచ్చిన ఉప ఎన్నిక ఓ రాజకీయ పార్టీ అధికార దాహం, ఓవ్యక్తి వ్యాపార విస్తరణ స్వార్థం కోసమే అనేది సుస్పష్టం. నియోజకవర్గానికి ఏమీ చేయలేకపోయాననీ, రాష్ట్ర ప్రభుత్వం నిధులివ్వట్లేదని రాజగోపాల్‌రెడ్డే చెప్పాడు. మరోవైపు నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం సీఎం ప్రత్యేకంగా నిధులు కేటాయించారని ఆయనే చెబుతున్నాడు. పోనీ, ఆయన చెప్పిందే నిజమైతే, రాజీనామా చేసి కాంగ్రెస్ నుంచిగానీ, ఇండిపెండెంట్‌గానీ పోటీచేస్తే ప్రజలు ఆదరించేవారేమో! ఆయన బీజేపీకి పోయి పోటీ చేస్తున్నడు. తెలంగాణలో ఓ పార్టీ ఎదుగుదల కోసం తనను పెంచి పోషించి ఈ స్థాయికి తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీని నట్టేట ముంచాడు.

గెలిపిస్తే నెలన్నరలో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తమంటున్నడు దీనిపై మీ అభిప్రాయమేంటి?

మునుగోడులో బీజేపీని గెలిపిస్తే నెలన్నరలోపే టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని అమిత్‌షా చౌటుప్పల్ సభలో చెప్పడాన్ని బట్టే ఇది అధికార దాహంలో భాగంగా వచ్చిన ఉప ఎన్నిక అనేది సుస్పష్టం. బీజేపీ చేతిలో రాజగోపాల్‌రెడ్డి ఓ పావు. ఎమ్మెల్యేలను కొనడం, ప్రభుత్వాలను కూల్చేయడం, మతంతో రాజకీయం చేసే బీజేపీ విధానమే అనైతికం. మునుగోడులో డబ్బుల మూటలతో రాజకీయం చేయాలని చూశారుగానీ వారి పప్పులు ఉడకట్లేదు.

కమ్యూనిస్టులు టీఆర్ఎస్‌ను ఎందుకు బలపరుస్తున్నారు? దీనిపై వస్తున్న విమర్శలకు మీ సమాధానమేమి?

బీజేపీ దేశంలోని అన్ని వ్యవస్థలనూ ధ్వంసం చేస్తూ పోతున్నది. ఆ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడే రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేస్తున్నది. అధికార పార్టీ ఎమ్మెల్యేలను చీల్చి, కొని ప్రభుత్వాలను కూల్చేసే బీజేపీ అప్రజాస్వామ్య పద్ధతిని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తదితర రాష్ట్రాల్లో చూశాం. ఒకే భాష, ఒకే పన్ను, ఒకే సంస్కృతి పేరుతో దేశ సమగ్రతకు దెబ్బతీసేలా బీజేపీ ఎత్తుగడలను అనుసరిస్తున్నది. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్ని చీల్చానుకోవడం దుర్మార్గం. ఇలాంటి ధోరణిని అడ్డుకట్ట వేయడంలో కమ్యూనిస్టులుగా ముందు వరుసలో ఉంటాం.

మునుగోడును అభివృద్ధి చేస్తమని బీజేపీ నేతలు అంటున్నరు..దీన్ని ఎలా చూడాలి?

రాజగోపాల్‌రెడ్డిని గెలిపిస్తే తెలంగాణ అభివృద్ధికి ఇది చేస్తాం..అది చేస్తాం అనే విషయాన్ని అమిత్ షా బహిరంగ సభలో ఎక్కడా చెప్పలేదు. ఎనిమిదేండ్ల కాలంలో బీజేపీ తెలంగాణకు ఏమీ ఇవ్వలేదు. రాష్ట్ర పునర్విభజన సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్నీ నెరవేర్చలేదు. బీజేపీ తన పాలిత రాష్ట్రాల్లోనే అభివృద్ధి అంతంత మాత్రమే. మానవాభివృద్ధి సూచికలో, అభివృద్ధిలో బీజేపీయేతర రాష్ట్రాలు ముందువరుసలో ఉన్నాయి. బీజేపీ పాలిత రాష్ట్రాలు వెనుకబడ్డాయి. ఇక్కడ ఏదో చేస్తారని ఆశించడం పొరపాటే.

క్షేత్రస్థాయిలో టీఆర్ఎస్‌తో కమ్యూనిస్టులు అంతగా కలవట్లేదనే కాంగ్రెస్, బీజేపీ ప్రచారంపై మీ సమాధానమేమి?

ఇది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న విష ప్రచారం. క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామంలోనూ టీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులతో సమన్వయ కమిటీలు వేసుకుని సమిష్టిగా ముందుకు సాగుతున్నారు. బూతు, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలు వేసుకుని మనస్ఫూర్తిగా పనిచేస్తున్నారు. కమ్యూనిస్టులు ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతం మునుగోడు. పోరాటల గడ్డ. రాజకీయ చైతన్యం ఎక్కువ. అందుకే, ఇక్కడ బీజేపీ ఆటలు, నాటకాలు సాగట్లేదు. ఈ నేపథ్యంలోనే విషప్రచారానికి తెరలేపింది.

రాజకీయ లబ్ధి కోసం తరుచూ వస్తున్న ఉప ఎన్నికలపై మీ కామెంట్?

పార్టీలు కొన్నిసార్లు అధికారంలో ఉండొచ్చు..మరికొన్ని సార్లు దూరం కావొచ్చు. అధికారం పోగానే పార్టీలు మారేటోళ్లు ఎక్కువైపోవటం ప్రమాదకరం. రాజగోపాల్‌రెడ్డి లాంటి వ్యాపారవేత్తలు తమ స్వప్రయోజనాల కోసం రాజకీయ వ్యవస్థను ఆగం చేస్తున్నారు. డబ్బులతో రాజకీయక్రీడ ఆడాలని చూస్తున్నరు. ఉప ఎన్నికలతో ప్రభుత్వ యంత్రాంగ సమయం, ప్రజాధనం వృథా అవుతున్నాయి. ఇవి ఎన్నికల వ్యవస్థనే కలుషితం చేస్తున్నాయి. బూర్జువా పార్టీల విపరీతంగా ఖర్చుపెడుతూ ఎన్నికలంటే అసహ్యం కలిగేలా చేస్తున్నాయి. ప్రజా సేవ చేసేవారు రాజకీయాల్లోకి రాకుండా చేస్తున్నాయి. ఇది సమాజానికి మంచిదిగాదు. నైతిక విలువలు లేకుండా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం మంచిది కాదు. ఇలాంటివి ఎల్లకాలం సాగవు. రాజగోపాల్‌రెడ్డి లాంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి.

తెలంగాణ ప్రభుత్వం
కమిషనర్ కార్యాలయం, దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణ, హైదరాబాద్
అనుబంధం-1, నమూనా ఫారం-1 (నిబంధన 4(1) చూడగలరు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం 30/1987 (సవరించబడిన చట్టం 33/2007. తెలంగాణ ఆర్డినెన్స్ నెం.3/2016 ననుసరించి) సెక్షన్15, ఉపసెక్షన్-1 కి లోబడి వంశపారంపర్యము కానీ ధర్మకర్తల మండలం క్రింద చూపబడిన దేవాలయములకు నియామించబడును. కావున ఆసక్తిగలఅభ్యర్థులు ధర్మకర్తల నియామకము కొరకు దరఖాస్తులను సెక్షన్17 సంబంధి ఉపసెక్షన్-3 ననుసరించి నిర్ణీత ప్రఫార్మా (ఫారం-2) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి (20) రోజులలోపు శ్రీయుత కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్/ శ్రీయుత సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ (రంగారెడ్డి) మేడ్చల్ జిల్లా వారికి పంపవచ్చును. (1) మెమో నెం.బి3/13636/22, తేది.13.10.22 శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, కేశవరం, ఎం.సి.పల్లి (మం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. (2) మెమో నెం.బి3/12607/22, తేది. 10.10.22. శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం, రావిర్యాల (గ్రా), మహేశ్వరం (మం), రంగారెడ్డి జిల్లా. (3) మెమో నెం.బి3/05409/22, తేది. 13.10.22 శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం, మేడిపల్లి (మం), ఫిరజాదిగూడ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. (4) మెమో నెం.బి3/13750/22, తేది. 13.10.22, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, టిఎస్ఐఐసి, టి.పి.కాలనీ, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా.

సం/- శ్రీయుత కమిషనర్,
దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్.
DIPR No.7945-PP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.40/2022-23/ఎపిడి/డిని/నిట్/720 తేది: 19.10.2022
దిగువ పేర్కొన్న (02) రెండు పనుల కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్ వారు టెండరును ఆహ్వానిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం 2022-23 (టర్న్ కీ)లోని రెండవ త్రైమాసికం కొరకు తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్, హైదరాబాద్ వద్ద కౌన్సిల్ బిల్డింగ్స్ ఆవరణలో అత్యవసర నీటి సరఫరా& పారిశుద్ధ మరమ్మత్తు పనులు. ఈసివి: రూ.3,21,133/- & రూ.3,61,330/-. డౌన్‌లోడ్ ముగింపు తేది: 27.10.2022న మ.1.00 గం.లకు. బిడ్ తెరుచు తేది: 27.10.2022న 1.30గం.లకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://www.tenders.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి),
అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR No.1978-DP/CL/ADVT/1/2022-23

RELIANCE
RELIANCE HOME FINANCE LIMITED
రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రాంచ్ ఆఫీస్ :రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, ధ్రువా ఆర్కేడ్, నెం.6-3-248, నవీన్ నగర్, రోడ్డు నెంబర్1, బంజారా హిల్స్, హైదరాబాద్- 500 034.
కార్పొరేట్ & రిజిస్టర్డ్ కార్యాలయం : రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రూబీ టవర్, 11వ అంతస్తు, నార్త్ వెస్ట్ వింగ్, ప్లాట్ నెం.29, జె.కె. సావంత్ మార్గ్, దాదర్, ముంబయి- 400 028

డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ తనఖాపెట్టినవారు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుంచి రుణసదుపాయాన్ని పొందారు. బకాయి ఉన్న తేదీనాటికి చెల్లించాల్సిన అసలు మరియు వడ్డీలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాపెట్టినవారు విఫలమయ్యారు. ఇందుమూలంగా వారి యొక్క ఖాతాను ఆర్‌హెచ్ఎఫ్ పుస్తకాల్లో నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్‌గా వర్గీకరించడం జరిగింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ యొక్క అస్సెట్స్ క్లాసిఫికేషన్స్‌తో పాటుగా రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క నిర్దేశాల మేరకు వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దీనిలోని సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారాలు మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 ప్రకారం సర్ఫేసి యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాపెట్టినవారలకు డిమాండ్ నోటీసులు పంపించడం జరిగింది.సదరు బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీ, ఇన్సిడెంటల్ చార్జీలు, కాస్ట్స్, మరియు తదితర చార్జీలతో పాటుగా నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని సదరు నోటీసులో కోరడం జరిగింది. **వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు పంపించిన డిమాండ్ నోటీసులు బట్వాడా కాకుండా తిరుగరశీదు లేకుండా తిరిగి వచ్చినందున బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయడమైనది.**

1. రుణగ్రహీత పేరు/ చిరునామా: 1.నరిత రాజులపాటి, చిరునామా: 2-121/2, ఇంజనీర్స్ ఎన్‌క్లేవ్, చందా నగర్, ఎస్‌వివిఎస్ రెసిడెన్సి వెనుక, హైదరాబాద్-500 050.
సహ-రుణగ్రహీత మరియు హామీదారుడి పేరు: 2. నవీన్ గౌడ్ రాజులపాటి, ప్లాట్ నెం.189, సర్వే నెం.25, వైశాలి నగర్, మదీనగూడ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా,హైదరాబాద్.

ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి ఉన్న మొత్తం	రుణం మొత్తం
11.10.2022	20.10.2022	RS.56,06,653/-	Rs.52,88,550/-

సెక్యూర్డ్ ఆస్తుల యొక్క చిరునామా: ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.189, సర్వే నెం.25, వైశాలి నగర్, మదీనగూడ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ, హైదరాబాద్.

పైన పేర్కొన్న పరిస్థితుల దృష్ట్యా, రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు వారి యొక్క హామీదారులకు (ఒకవేళ వర్తింపదగినట్లయితే) నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను భవిష్య వడ్డీమరియు వర్తింపదగిన ఛార్జీలతో కలుపుకొని మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది. ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించని యెడల 60రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయనైనది. బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టినవారి సెక్యూర్డ్ అస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటుగా చర్యలు తీసుకోబడును.
పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(13)ప్రకారం, రుణగ్రహీతలు, సెక్యూర్డ్ అస్తులను ఇతరుల పేరిట బదలాయించడం, విక్రయించడం లేదా మరే ఇతర మార్గాల ద్వారా బదలాయించడం వంటి చర్యలను సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి లిఖిత పూర్వకంగా అనుమతి పొందకుండా చేపట్టం నిషేధమని తెలియజేయనైనది.

తేది:22-10-2022
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

అరెస్టు సమయంలో నాపై హింస

ఖండిస్తూ పోలీసులకు ఫిర్యాదు : తీస్తా సెతల్వాడ్

న్యూఢిల్లీ : ఉగ్రవాద నిరోధక బృందం (ఏటీఎస్) తనను అరెస్టు చేసే సమయంలో హింసకు పాల్పడినట్టు సామాజిక కార్యకర్త తీస్తాసెతల్వాడ్ ఫిర్యాదుచేశారు. గుజరాత్ మారణహోమంలో ప్రధాని మోడీకి క్లీన్ చిట్ ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేస్తున్నట్టు ప్రకటించిన తర్వాత.. తీస్తాను ఈ ఏడాది జూన్ 25న ఏటీఎస్ అధికారులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అరెస్టు అనంతరం అహ్మదాబాద్‌కు తరలించడానికి మధ్య జరిగిన పరిణామాలపై ఆమె శాంతాక్రూజ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు ఇటీవల ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. జులై 25 మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో నొయిడాలోని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) నుంచి తన ఆఫీసుకు ఫోన్‌కాల్ వచ్చిందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ఫోన్‌కాల్ వచ్చిన గంటన్నర తర్వాత అదే రోడ్‌లో ఉంటున్న బీజేపీ ఎంపీ నారాయణ రానే నివాసం నుంచి ఇద్దరు సీఐఎస్ఎఫ్ వ్యక్తిగత భద్రతా అధికారులు (పీఎస్ఓ) తన నివాసానికి వచ్చారని చెప్పారు. నిమిషాల్లోనే సుమారు 10 మంది ఏటీఎస్ అధికారులు వచ్చారని చెప్పారు.

వారెంట్, ఎఫ్ఐఆర్ చూపించలేదనీ, తన లాయర్ వచ్చేదాకా వేచి ఉండాలని చెప్పినా వినలేదని ఆరోపించారు. అహ్మదాబాద్‌కు చెందిన ఏటీఎస్ అధికారి జె.ఎం.పటేల్ బెడ్‌రూమ్‌లోకి వచ్చారనీ.. తనపై దాడి చేశారనీ, తన చేతికి గాయమైందని పేర్కొన్నారు. గుజరాత్ ప్రభుత్వం, పోలీసులు ప్రవర్తించిన తీరుతో తన ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వాంగ్మూలాన్ని తీసుకునేందుకు శాంతాక్రూజ్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళుతున్నామని చెప్పిన ఏటీఎస్ అధికారులు తనను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. తీస్తాను గుజరాత్‌లోని మహిళా జైలులో 63 రోజుల పాటు రిమాండులో ఉంచారు.

VIRINCHI LIMITED
Regd office: 8-2-672 / 5 & 6, 4th Floor, Ilyas Mohammed Khan Estate,
Road No. 1, Banjara Hills, Hyderabad-500 034, Telangana. Tel: 040-4819 9999
Email: investors@virinchi.com Web: www.virinchi.com
CIN:L72200TG1990PLC011104

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, సెక్షన్ 110 మరియు ఇతర వర్తింపదగిన సెక్షన్స్ ("ద యాక్ట్") దీనితో పాటు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదవదగిన రూల్స్ 20 మరియు 22, దీనితో పాటు చదవదగిన జనరల్ సర్క్యులర్ నెం.14/2020 మరియు తేది.08 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020, తేది.13 ఏప్రిల్, 2020 మరియు జనరల్ సర్క్యులర్ నెం.22/2020, తేది:జూన్15, 2020, జనరల్ సర్క్యులర్ నెం.33/2020, తేది:28, సెప్టెంబర్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.39/2020, తేది:31, డిసెంబర్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.10/2021, తేది:23, జూన్,2021 మరియు జనరల్ సర్క్యులర్ నెం.20/2021, తేది:8, డిసెంబర్, 2021, జనరల్ సర్క్యులర్ నెం.03/2022, తేది:5, మే,2022, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన సర్క్యులర్స్ ("ఎంసిఏ సర్క్యులర్స్") దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు సెక్రటేరియల్ స్టాండర్డ్స్ ఆన్ జనరల్ మీటింగ్స్ (ఎస్ఎస్-2) ఎనాక్ట్‌మెంట్ యొక్క స్టాచ్యూటరీలుమరియు దీనితో పాటు వర్తింపదగిన చట్టాలు మరియు నిబంధనలు, కంపెనీ యొక్క సభ్యుల ద్వారా ప్రతిపాదించిన తీర్మానాలను సభ్యులంతా ఇ-ఓటింగ్ విధానం ద్వారా ("ఇ-ఓటింగ్") ద్వారా కంపెనీ యొక్క సభ్యుల అంగీకారం కోసం నిర్వహించబడును. "ప్రమోటర్ గ్రూప్" కేటగిరి నుంచి "పబ్లిక్ కేటగిరి" కేటగిరిగా రీక్లాసిఫికేషన్ నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల యొక్క సమ్మతి కోసం ఇ-ఓటింగ్ నిర్వహించబడును.

21, అక్టోబర్,2022, శుక్రవారం, కంపెనీ తమ యొక్క సభ్యులకు ఇ-ఓటింగ్ నిమిత్తం పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా లాగిన్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌లను డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద అందుబాటులో ఉన్న ఇ-మెయిల్స్‌కు పంపించడం జరిగింది.
పోస్టల్ బ్యాలెట్ విధానం పర్యవేక్షణ మరియు స్క్రుటినీ కోసం కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లంతా శ్రీ వినయ్ బాబు గాదె గారిని నియమించారు.
సభ్యులంతా ఇ-ఓటింగ్ విధానం ద్వారా తమ యొక్క అభిప్రాయాన్ని ఓటు ద్వారా వ్యక్తపర్చవచ్చును. ఇ-ఓటింగ్ విధానం నిర్వహణ కోసం కంపెనీ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారిని (సిడిఎస్ఎల్) నియమించింది. ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ చేపట్టనున్నారు. ఇ-ఓటింగ్ విధానానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ నోటీసులో నోట్ నెం.12 వద్ద స్పష్టంగా పేర్కొనడం జరిగింది. సభ్యుల యొక్క ఇ-ఓటింగ్ **శనివారం, 22, అక్టోబర్, 2022 ఉదయం 9 గంటలకు (ఐఎస్‌టి)** ప్రారంభమై **ఆదివారం, 20,నవంబర్, 2022 సాయంత్రం 5 గంటలకు (ఐఎస్‌టి)** ముగిస్తుంది. ఆ తరువాత ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్ ద్వారా ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది.
పైన పేర్కొన్న సర్క్యులర్స్ ప్రకారం, పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క భౌతిక కాపీలు మరియు పోస్టల్ బ్యాలెట్ ఫామ్స్ మరియు ప్రీపెయిడ్ బిజినెస్ ఎన్వెలప్‌లను సభ్యులకు పంపడం జరగదు. ఇ-ఓటింగ్ విధానం ద్వారా మాత్రమే సభ్యుల యొక్క ఓటింగ్ విధానం తెలుస్తుంది.సభ్యుల యొక్క సమ్మతి లేదా ప్రతిసమ్మతి రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా పరిశీలన జరుగుతుంది.

కటాఫ్ తేదీ 14, అక్టోబర్, 2022 శుక్రవారం నాటికి సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు రెకన్ చేయబడతాయి. కటాఫ్ తేదీ నాటికి సభ్యులైన వ్యక్తులు ఈ నోటీసును సమాచారంగా మాత్రమే భావించాలి. పోస్టల్ బ్యాలెట్ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.virinchi.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com లో మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్ http://www.evotingindia.comఅందుబాటులో ఉన్నది. పోస్టల్ బ్యాలెట్ నోటీసును డౌన్‌లోడ్ చేసుకోవడానికి కంపెనీ యొక్క వెబ్‌సైట్ investors@virinchi.comలో సంప్రదించాలి.
20,నవంబర్, 2022, ఆదివారం, సాయంత్రం గం.5 (ఐఎస్‌టి) తర్వాత ఓటింగ్ నమోదు చేసినట్లయితే పరిగణించబడదని దయచేసి గమనించండి.
భౌతిక రూపంలో కంపెనీలో వాటాలున్న సభ్యులు మరియు ఎవరైతే తమ ఇ-మెయిల్ అడ్రస్‌లను కంపెనీతో అప్డేట్ చేసుకోలేదో వారంతా కంపెనీ లేదా ఆర్టీఏనిinvestors@virinchi.com, info@aarthiconsultants.comలో సంప్రదించి పొందవచ్చును. ఈ క్రమంలో సభ్యులు తమ యొక్క పేరు మరియు చిరునామాతో పాటుగా, స్వీయ ధ్రువీకరణతో కూడిన పాన్ కార్డు, ఏదైనా స్వయం ధ్రువీకరణతో కూడిన డాక్యుమెంట్ అనగా డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఎన్నికల సంఘం గుర్తింపు కార్డు లేదా పాస్‌పోర్ట్ లేదా ఆధార్‌కార్డును ధ్రువీకరణగా సమర్పించాల్సి ఉంటుంది. డీమెటీరియలైజ్డ్ రూపంలో కంపెనీలో వాటాలు ఉన్న సభ్యులు ఇ-మెయిల్స్‌ను రిజిస్టర్ చేసుకునేందుకు/ అప్డేట్ చేసుకునేందుకు డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద ఉన్న డీమాట్ అకౌంట్‌తో సరిచూసుకోవాలి. ఈ క్రమంలో ఏమైనా సందేహాలు, ఇబ్బందులు ఉన్నట్లయితే రిజిస్ట్రేషన్ క్రమంలో ఇ-మెయిల్ అడ్రస్, సభ్యుల యొక్క వివరాలను investors@virinchi..com మెయిల్‌కు పంపించాలి.
ఒకవేళ తీర్మానం ఇ-ఓటింగ్ ద్వారా అనగా **తేదీ:20, నవంబర్,2022, ఆదివారం** ఆమోదం పొందినట్లయితే , పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితం **మంగళవారం, 22, నవంబర్,2022 తేదీన** లేదా అంతకంటే ముందుగా ప్రకటించబడుతుంది మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.virinchi.com.పై కూడా ప్రదర్శించబడుతుంది మరియు బిఎస్ఇకి కమ్యూనికేట్ చేయబడుతుంది. కంపెనీ యొక్క రిజిస్టర్ కార్యాలయం వద్ద కూడా పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు ప్రదర్శించబడతాయి.
ఇ-ఓటింగ్ మరియు పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఫిర్యాదులు ఉన్నట్లయితే శ్రీ కె.రవీంద్రనాథ్ ఠాగూర్, కంపెనీ సెక్రటరీ, విరించి లిమిటెడ్, రిజిస్టర్డు ఆఫీస్: 8-2-672/5&6, 4వ అంతస్తు, ఇలియాస్ మహ్మద్ ఖాన్ ఎస్టేట్, రోడ్ నెం.1, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ రాష్ట్రం, ఇండియా, ఫోన్ నెం.040-4819 9999, మెయిల్ ఐడి: investors@virinchi.com వారిని సంప్రదించవచ్చును.

విరించి లిమిటెడ్ కొరకు
for Virinchi Limited
సం/-
కె.రవీంద్రనాథ్ ఠాగూర్
కంపెనీ సెక్రటరీ
M.No. A18894

ప్రదేశం: హైదరాబాద్
తేది: 21-10-2022

బిల్కిస్ బానో కేసులో పిటిషన్‌పై

విచారణకు సుప్రీం అంగీకారం



న్యూఢిల్లీ : బిల్కిస్ బానో కేసులో దోషులను విడిచిపెట్టడాన్ని సవాలు చేస్తూ దాఖలైన తాజా పిటిషన్‌పై విచారించడానికి సుప్రీం అంగీకరించింది. ప్రధాన పిటిషన్‌తో కలిసి దీన్ని విచారిస్తామని తెలిపింది. 2002లో జరిగిన గుజరాత్ అల్లర్లలో బిల్కిస్ బానో సామూహిక అత్యాచారానికి గురి కాగా, 14మంది హత్యకు గురయ్యారు. వీరిలో కొంతమంది బానో కుటుంబ సభ్యులే. ఈ కేసులోని దోషులకు శిక్ష తగ్గించడాన్ని, వారిని విడుదల చేయడాన్ని సీపీఐ మహిళా విభాగమైన భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) సవాలు చేసింది. దోషులకు శిక్ష తగ్గించడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టులో సీపీఐ(ఎం) నేత సుభాషిణి అలీ, స్వతంత్ర జర్నలిస్టు, చిత్ర నిర్మాత రేవతి లాల్, మాజీ ఫిలాసఫీ ప్రొఫెసర్, కార్యకర్త రూప్‌రేఖ వర్మలు పిల్ దాఖలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, మాజీ ఐపీఎస్ అధికారి మీరన్ చాదా, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి మధు బాధురి, సామాజిక కార్యకర్త జగదీప్ చోకర్‌లు దాఖలు చేసిన పిటిషన్లను కూడా సుప్రీం పరిశీలిస్తోంది. కేంద్ర ప్రభుత్వ అనుమతితో గుజరాత్ ప్రభుత్వం ఆగస్టు 15న వీరిని విడిచి పెట్టింది.

RELIANCE
COMMERCIAL FINANCE
రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: 7వ అంతస్తు, బి-వింగ్, ట్రేడ్ వరల్డ్, కమలా మిల్స్ కాంపౌండ్, ఎస్.బి. మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400 013.
బ్రాంచ్ కార్యాలయం: 6-3248/బి/1, ధృవ్ ఆర్కేడ్, మూడో అంతస్తు, రోడ్ నెం.1, నవీన్ నగర్, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034.

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(2) ప్రకారం)

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, **రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క దిగువ అధీకృత అధికారి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగిచెల్లించమని కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు/ సహ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
రుణగ్రహీత/ సహరుణగ్రహీతలు బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలం కావడం కారణంగా ఇందుమూలంగా రుణగ్రహీత/ సహరుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 8తో చదవగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీల్లో తమ స్వాధీనంలోకి తీసుకోవడమైనది.
ప్రధానంగా రుణగ్రహీత/ సహరుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు **రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్** ఛార్జ్‌కు లోబడి బాకీ మొత్తం మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.
రుణగ్రహీత/ సహరుణగ్రహీతలు/ తనఖాపెట్టినవారికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

1) రుణగ్రహీత/ సహ రుణగ్రహీత పేరు:
1) కవిత తాటవర్తి 2) శ్రీనివాస రావు తాటివర్తి 3) మణికంట వినయ్ తాటివర్తి
4) తాటివర్తి లక్ష్మికాంత రావు
Loan No:-RLALHYD000335064

డిమాండ్ నోటీసుల తేదీ	స్వాధీనతా తేది	స్వాధీనతా రకం	డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూపాయల్లో)
09.062022	19.10.2022	లాంఛనప్రాయంగా స్వాధీనం	రూ.1,89,08,089/- (రూపాయలు ఒక కోటి ఎనభై తొమ్మిది లక్షల ఎనిమిది వేల ఎనభై తొమ్మిది మాత్రమే) తేదీ:09-06-2022 నాటికి

ఆస్తి వివరణ :
షెడ్యూల్-ఎ: ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.146 పార్ట్, విస్తీర్ణం 300.0 చ.గ. లేదా 250.08 చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 900 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్, 900 చ.అ. మొదటి అంతస్తు మరియు 700 చ.అ. రెండో అంతస్తు, పూర్తి ప్లింత్ ఏరియా 2500చ.అ. ఆర్సీసీ, సర్వే నెం.246, దీని యొక్క నెం.7-691, సుభాష్ నగర్, జీడిమెట్ల గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ (రూఫ్ ఆర్సీసీ యొక్క స్వభావం: నిర్మాణం యొక్క స్వభావం: పిల్లర్స్/వాల్స్) సబ్-డిస్ట్రిక్ట్ :కుతుబుల్లాపూర్, జిల్లా& రిజిస్ట్రేషన్: జిల్లా: రంగారెడ్డి మరియు **దీని యొక్క కొలతలు: తూర్పు** నుంచి పడమర: 60-0", ఉత్తరం నుంచి దక్షిణం: 45-0" మరియు **దీని యొక్క హద్దులు : తూర్పు:** 30'వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం.147, **దక్షిణం:** ప్లాట్ నెం.145.
షెడ్యూల్-బి: ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.147 పార్ట్, విస్తీర్ణం 300.0 చ.గ. లేదా 250.08 చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 900 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్, 900 చ.అ. మొదటి అంతస్తు మరియు 700 చ.అ. రెండో అంతస్తు, పూర్తి ప్లింత్ ఏరియా 2500చ.అ. ఆర్సీసీ, సర్వే నెం.246, దీని యొక్క నెం.7-691, సుభాష్ నగర్, జీడిమెట్ల గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ (రూఫ్ ఆర్సీసీ యొక్క స్వభావం: నిర్మాణం యొక్క స్వభావం: పిల్లర్స్/వాల్స్) సబ్-డిస్ట్రిక్ట్ :కుతుబుల్లాపూర్, జిల్లా& రిజిస్ట్రేషన్: జిల్లా: రంగారెడ్డి మరియు **దీని యొక్క కొలతలు: తూర్పు** నుంచి పడమర: 60-0", ఉత్తరం నుంచి దక్షిణం: 45-0" మరియు **దీని యొక్క హద్దులు : తూర్పు:** 30'వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి స్థలం, **ఉత్తరం:** పొరుగువారి స్థలం, **దక్షిణం:** పొరుగువారి స్థలం.
షెడ్యూల్-సి: ఆస్తికి సంబంధించిన నెం.7-691, ప్లాట్ నెం.148 పార్ట్, విస్తీర్ణం 300.0 చ.గ. లేదా 250.08 చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 666.66 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ 666.66 చ.అ. మొదటి అంతస్తు మరియు 666.66 చ.అ. రెండో అంతస్తు, పూర్తి ప్లింత్ ఏరియా 1999.98 చ.అ. ఆర్సీసీ, సర్వే నెం.246, దీని యొక్క నెం.7-691, సుభాష్ నగర్, జీడిమెట్ల గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ (రూఫ్ ఆర్సీసీ యొక్క స్వభావం: నిర్మాణం యొక్క స్వభావం: పిల్లర్స్/వాల్స్) సబ్-డిస్ట్రిక్ట్ :కుతుబుల్లాపూర్, జిల్లా& రిజిస్ట్రేషన్: జిల్లా: రంగారెడ్డి మరియు **దీని యొక్క కొలతలు:** తూర్పు నుంచి పడమర: 60-0", ఉత్తరం నుంచి దక్షిణం: 45-0" మరియు **దీని యొక్క హద్దులు : తూర్పు:** 30'వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం.149, **దక్షిణం:** ప్లాట్ నెం.147.
షెడ్యూల్-డి: ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.149 పార్ట్, విస్తీర్ణం 240.0 చ.గ. లేదా 200.64 చ.మీ. సర్వే నెం.246 (బ్లాక్ నెం.07 ద్వారా కవర్ చేయబడింది)
సుభాష్ నగర్, జీడిమెట్ల గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్,తెలంగాణ, జిహెచ్ఎంసి సర్కిల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి సబ్-డిస్ట్రిక్ట్: కుతుబుల్లాపూర్, జిల్లా & రిజిస్ట్రేషన్: జిల్లా : రంగారెడ్డి మరియు **దీని యొక్క కొలతలు:** తూర్పు నుంచి పడమర: 36-0", ఉత్తరం నుంచి దక్షిణం: 60-0" మరియు **దీని యొక్క హద్దులు : ఉత్తరం:** ప్లాట్ నెం.149పార్ట్, **దక్షిణం:** ప్లాట్ నెం.148, **తూర్పు:** 30'వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.150.

తేది:20-10-2022
ప్రదేశం : జీడిమెట్ల
సం/- అధీకృత అధికారి
రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

కేవైబీ లాభాల్లో 52 శాతం వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవైబీ) 52 శాతం వృద్ధితో రూ.250 కోట్ల నికర లాభాలు సాధించింది. మొండి బాకీల్లో తగ్గుదల వల్ల మెరుగైన ఫలితాలను నమోదు చేసినట్లు ఆ బ్యాంక్ తెలిపింది. క్రితం క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 21 శాతం పెరిగి రూ.821 కోట్లుగా చోటు చేసుకుంది. స్థూల నిరర్థక ఆస్తులు 341 బేసిస్ పాయింట్లు తగ్గి 3.97 శాతానికి దిగివచ్చాయని పేర్కొంది. మొత్తం వ్యాపారం 14 శాతం పెరిగి రూ.1,35,460 కోట్లుగా నమోదయినట్టు వెల్లడించింది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
[illegible]

సవరణ

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నవతెలంగాణ దినపత్రికలో తేది: 19-10-2022, హైదరాబాద్ ఎడిషన్‌లో ప్రచురితమైన బహిరంగ ప్రకటనలో సేల్‌డీడ్ నెం.1564/2022తో పాటుగా ప్రచురించాల్సిన అగ్రిమెంట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ నెం.1565/2022, తేది:14-02-2022 ప్రచురితం కాలేదు. దీనిని కలిపి చదువుకోవాల్సిందిగా కోరడమైనది. బహిరంగ ప్రకటనలో ప్రచురించిన మిగతా వివరాల్లో ఎలాంటి మార్పు లేదు.

తేది:20-10-2022
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

OMKARA
ASSETS RECONSTRUCTION Pvt. Ltd.
ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U67100TZ2014PTC020363
కార్పొరేట్ ఆఫీస్: సి-515, కనకియా జిలియన్, జంక్షన్ ఆఫ్ జె.ఎల్.బి.రోడ్ మరియు సి.ఎస్.టి.రోడ్, కె.బి.సి. అనెక్స్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070.
Email: mumbai@omkaraarc.com | Tel.: 022-26544000, Authorised Officer M No.: +91 98840 62068 / +91 81481 07201

(అనుబంధం-4-ఏ) ((9(1)తో చదవగల రూల్ 8(6) నియమం చూడండి) స్థిరాస్తి యొక్క ఇ-వేలం అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్ 9(1)తో చదువబడే రూల్ 8(6) నియమంతో చదవగల ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("SARFAESI చట్టం") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) & తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్(FIHFCL) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడి, ఇ-వేలంలో విక్రయించుటకు ప్రతిపాదించబడినది. తదుపరిగా, ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఏఆర్‌పిఎల్) (ఓంకార పిఎస్ 22/2020-21 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్న), అసైనర్ కంపెనీ నుండి అంతర్లీన సెక్యూరిటీపాటుగా ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్(FIHFCL) అనగా (అసైనర్ బ్యాంక్) నుండి తేది.26.02.2021నాటి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ఆధారంగా దిగువ ఖాతాల యొక్క పూర్తి బాకీపడిన డెట్స్‌ను పొందింది. తదనుగుణంగా, సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్ మరియు బకాయిల రికవరీ కొరకు ఎంపవర్డ్ మరియు అసైనర్ కంపెనీ యొక్క షూస్‌లోకి ఓఏఆర్‌పిఎల్ ప్రవేశించింది. ఓఏఆర్‌పిఎల్ యొక్క అధీకృత అధికారి అసైనర్ నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డు ఆస్తిని లాంఛప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు. ఓఏఆర్‌పిఎల్ యొక్క అధీకృత అధికారి ఇందుమూలంగా బకాయిల రికవరీ కొరకు దిగువ పేర్కొన్న సెక్యూర్డు ఆస్తుల అమ్మకానికి ఉద్దేశిస్తున్నారు. దిగువ చూపిన సంబంధిత రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత(ల) నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌గా ఓఏఆర్‌పిఎల్‌కు సంబంధిత బకాయి కాలంలో దిగువ పేర్కొన్న మొత్తాల రికవరీ కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది" మరియు "అది అక్కడ అలాగే" మరియు "కోర్స్ లేకుండా" ప్రాతిపదికన SARFAESI చట్టంలోని సెక్షన్స్ 13(2) మరియు (4)యొక్క నియమాల క్రింద సంక్రమించిన హక్కులు& అధికారాలను వినియోగిస్తూ ఆస్తులు విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు/ హామీదారులు/తాకట్టుదారుల, సెక్యూరిటీలు, ఓనర్, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు తేది, స్వాధీనతా తేది, రిజర్వు ధర, బిడ్‌పెంపుదల మొత్తం, ధరావత్తు (ఇఎండి), తనిఖీ తేది & సమయం వివరాలు దిగువ పేర్కొన్నట్లుగా కలదు.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ హామీదారులు/ తాకట్టుదారుల పేరు	ఆస్తి వివరణ/ ఆస్తి యజమాని	ఆస్తి యజమాని	16.08.2022 నాటికి బాకీపడిన మొత్తం	డిమాండ్ నోటీసు తేది	రిజర్వు ధర (రూ.లక్షల్లో)	మొత్తం ధరావత్తు
					స్వాధీనతా తేది	బిడ్ పెంపుదల	తనిఖీచేయు తేది& సమయం
1.	పాండురంగం చెదుదుపు, తుమ్మ మంజుల & తిరుమల ఎంటర్‌ప్రైజెస్	ఆర్.ఓ.హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం పరిధిలోని గోపాల్‌బాగ్, ట్రూప్‌బజార్, సుల్తాన్‌బజార్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్ వద్దగల సర్వే ప్లాట్ నెం.టి.ఎస్.ఎల్.ఆర్.నెం.2, 5 మరియు 6గల స్థలంపై మున్సిపల్ నెం.లు 4-3-448 నుండి 460 మరియు 4-3-465 నుండి 4-3-465 నుండి 468 కలిగిన ఇంటిలో 4907.5చ.గ.లు లేదా 4156 చ.మీ.ల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను 195.80చ.గ.లు లేదా 163.69చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా 600చ.అ.ల ఐదు కార్ పార్కింగ్ ఏరియా మరియు (ఉమ్మడి ఏరియాతోకలిపి) ప్లింత్ ఏరియా యొక్క 5772చ.అ.ల విస్తీర్ణపు "వినూత్న పిట్టీస్ మెజెస్టీ"గా తెలిపిన బిల్డింగ్ కాంప్లెక్స్‌లో 3వ అంతస్తులోని జిహెచ్ఎంసి నెం.4-3-448 నుండి 460 & 4-3-465 నుండి 468/యూనిట్ 2/ టిఎఫ్‌గల యూనిట్ నెం.2 మొత్తం భాగం, మరింత స్పష్టంగా అందుకు జతచేసిన అనుబంధపు ప్లాన్‌లో చూపబడినది మరియు ఎరుపు రంగులో వర్ణించబడినది మరియు సరిహద్దులు: పూర్తి స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: ప్రస్తుతమున్న సి.సి.రోడ్డు, దక్షిణం: ప్రస్తుతమున్న సి.సి.రోడ్డు, తూర్పు: ప్రస్తుతమున్న సి.సి.రోడ్డు, పడమర: 30' వెడల్పు రోడ్డు. 3వ అంతస్తులోని యూనిట్ నెం.2 కొరకు సరిహద్దులు: ఉత్తరం: యూనిట్ నెం.1 మెట్లు, కారిడార్ & లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ & ఓపెన్ టు స్కై	పాండురంగం చెదుదుపు	రూ. 6,30,98,676.55 (రూపాయలు ఆరుకోట్ల ముప్పైలక్షల తొంబైఎనిమిది వేల ఆరువందల డెబ్బైఆరు & యాభైఐదు పైసలు మాత్రమే)	31.01.2020 15.06.2020 (లాంఛనప్రాయం)	Rs. 225.00 (రెండు వందల ఇరవైఐదు లక్షల మాత్రమే) Rs. 50,000/- (యాభై వేల మాత్రమే)	Rs. 22,50,000/- (ఇరవైరెండు లక్షల యాభై వేలు మాత్రమే) 15.11.2022 (11:00 am to 12:00 noon)

ఖాతా నెం: 344905000929, లబ్ధిదారు పేరు: ఓంకార పిఎస్ 22/2020-21 ట్రస్టు, బ్యాంక్ పేరు: ఐసిఐసిఐ బ్యాంక్, బ్రాంచ్: బికెసి ముంబయి, ఐఎఫ్ఎస్‌సి కోడ్: ఐసిఐసి0003449
ఇ-వేలం తేది& సమయం: గురువారం 29.11.2022న ఉ.11.00గం.ల నుండి మ.12.00గం.లు
పాల్గొను బిడ్ లేఖ/ కెవైసి పత్రం/ ధరావత్తు రుజువు సమర్పించుటకు చివరి తేది& సమయం: 28.11.2022న సా.4.00గం.ల వరకు
వేలం యొక్క నియమ నిబంధనలు: అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనలకు దయచేసి సెక్యూర్డు క్రెడిటర్స్ (ఓఏఆర్‌పిఎల్) వెబ్‌సైట్ అనగా http://omkaraarc.com/auction.php లో కల్పించిన లింకును లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అనగా https://www.bankeauctions.com లో చూడండి.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద అమ్మకపు చట్టబద్ధమైన ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాలను అనుసరించి పై పేర్కొన్న రుణ ఖాతాకు సంబంధించి రుణగ్రహీత(ల)కు 30 (ముప్పై) రోజుల కంటే తక్కువ కాకుండా ఈ నోటీసు కూడా తప్పనిసరి నోటీసు, 20.10.2022 నుండి తదుపరి వడ్డీ మరియు ఖర్చులు & వ్యయాలతోసహా పై పేర్కొన్న బాకీపడిన బకాయిలను చెల్లించుటచే వారి కోరితే ఆస్తుల విమోచనానికి సలహాతో పైన సూచించిన తేది మరియు సమయానికి వేలం/ అమ్మకం ద్వారా అమ్మకం నిర్వహించుటకు గురించిన సమాచారం ఇవ్వబడుతున్నది. చెల్లింపులు చేయుటలో డిఫాల్ట్ చెందిన విషయంలో, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) క్రింద నిర్దేశించిన ఏదేని విధానాల ద్వారా అధీకృత అధికారి/ సెక్యూర్డు క్రెడిటర్ విచక్షణ మేరకు ఆస్తి విక్రయించబడును.

తేది: 22-10-2022
ప్రదేశం: హైదరాబాద్
(కార్తీ గోవిందస్వామి) అధీకృత అధికారి, ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
(ఓంకార పిఎస్ 22/2020-21 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్నది)